# ఇమినైజేషన్ వ్యాక్సిన్లు తప్పనిసరిగా తీసుకోవాలి

●0 నుంచి 16 సంవత్సరాల పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలి ●వైద్యాధికారులు వేసవిలో కలుగు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలి ●డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్26:** ఇమినైజేషన్ వ్యాక్సిన్లు తప్పనిసరిగా తీసుకోవాలని డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ తెలిపారు.శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు ఆదేశాలతో డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ ఆరోగ్య ఉప కేంద్రం ఏనుమాముల,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పైడిపల్లి సెంటర్లో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాచ్ అప్ ప్రోగ్రాంలో పర్యటించి ఇమినైజేషన్ సెషన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఇమినైజేషన్ వ్యాక్సిన్లు వల్ల క్షయ, పోలియో,కామెర్లు, కంటసర్పి,కోరింత దగ్గు, ధనుర్వాతం, కామెర్లు, మెదడువాపు, న్యుమోనియా, మీజిల్స్, రూబెల్లా, జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు,తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపునొప్పి,అందత్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. ఎండాకాలంలో వచ్చు సాధారణ ఆరోగ్య సమస్యలు హీట్ స్ట్రోక్,నీళ్ల విరేచనాలు,బంక విరోచనాలు, చర్మవ్యాధులు మొదలగు వాటిపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయస్సు వచ్చువరకు వయస్సుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డకు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చేయాలని కోరారు. ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తమ బిడ్డల ఆరోగ్యం కొరకు వైద్య ఆరోగ్యశాఖ అందించి వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ ఇప్పించాలని పేర్కొన్నారు.ప్రతి ఆరోగ్య మందిరంలో ఓఆర్ఎస్ కార్నర్ నిర్మించాలని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన తగిన చికిత్సలు చేయాలని వైద్యులకు,సిబ్బంది సూచించారు. ఎండాకాలంలో వచ్చు సమస్యలపై అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆశా కార్యకర్త నుండి అందరూ సమన్వయంతో పనిచేసి తగిన ఫలితాలు రాబట్టిలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కర్తలు ప్రమీల,సుభాషిణి, ఆశా కార్యకర్తలు రిపిక,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.